నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

శనివారం 21 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 21, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12




బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి నుంచీ మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నది. అనేక పథకాలను మహిళల పేర్ల మీదే అందిస్తున్నది. త్వరలో మరో పథకానికి శ్రీకారం చుట్టబోతున్నది. సౌభాగ్యలక్ష్మి పేరిట పథకాన్ని అమలు చేయనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. అధికారంలోకి రాగానే అర్హులైన పేద మహిళలకు ప్రతి నెలా రూ.3వేల జీవన భృతి అందిస్తామని హామీ ఇచ్చారు. ఇది అమల్లోకి వస్తే జిల్లాలో సుమారు 3లక్షల మందికి ప్రయోజనం చేకూరనున్నది. ప్రతి నెలా సుమారు రూ.90 కోట్లను ప్రభుత్వం ఇందుకోసం ప్రత్యేకంగా ఖర్చు చేయనున్నది. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో సౌభాగ్యలక్ష్మి పథకం పెట్టడంతో మహిళా లోకం నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

*– యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ)*

# మహిళామణులకు సౌభాగ్యలక్ష్మి

## అర్హులకు ప్రతి నెలా రూ.3వేల జీవన భృతి

- మ్యానిఫెస్టోలో ప్రకటించిన సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే అమలు
- తెల్లరేషన్ కార్డు ఉన్న అందరికీ వర్తింపు
- జిల్లాలో సుమారు 3లక్షల మందికి ప్రయోజనం
- ప్రతి నెలా రూ. 90కోట్ల వరకు సర్కారుపై భారం
- హర్షం వ్యక్తం చేస్తున్న మహిళాలోకం

III లో..





బీఆర్ఎస్‌లో చేరిన అనంతరం ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌తో జిట్టా బాలకృష్ణారెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

8లో..

# బీఆర్ఎస్‌లోకి జిట్టా

**మంత్రి కేటీఆర్ సమక్షంలో చేరిన బాల కృష్ణారెడ్డి**

తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. హైదరాబాద్ ప్రగతిభవన్‌లో శుక్రవారం ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో భువనగిరి ప్రాంతంలో పోరాటాన్ని ఉవ్వెత్తున ముందుకు నడిపించిన నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అని, అటువంటి నాయకుడు తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరడం సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ప్రస్తావించారు. అభివృద్ధిలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయ పార్టీ ఏదీ లేదని, భువనగిరిలో మూడోసారి పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు ఖాయమని స్పష్టం చేశారు.

– భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 20

# పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ

## ఎలక్షన్స్‌కు ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు

- అక్రమంగా డబ్బు, మద్యం తరలింపుపై స్పెషల్ ఫోకస్
- బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు
- తొలిసారిగా జీపీఎస్ వ్యవస్థ అమలు
- డిజిటల్ లావాదేవీలు, అనుమానాస్పద ఖాతాలపై నజర్
- ఓటర్లు సీ విజిల్ యాప్‌ను ఉపయోగించాలి
- ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేస్తే వెంటనే స్పందిస్తాం
- రూ. 50వేలకు మించి తీసుకెళ్తే ఆధారాలు చూపించాలి
- నమస్తే తెలంగాణ ఇంటర్వ్యూలో కలెక్టర్ హనుమంతు కె. జెండగే

3లో..

జిల్లాలో ఎన్నికలను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ హనుమంతు కె.జెండగే చెప్పారు. ఇబ్బందులేవీ లేకుండా ఇప్పటికే అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. డబ్బు, మద్యం అక్రమ తరలింపులపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు తెలిపారు. బెల్ట్ దుకాణాలు లేకుండా చర్యలు తీసుకున్నామని, ఇంకా ఎవరైనా ఉంటే వెంటనే మూసివేయాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల్లో కలిపి 4,39,100 మంది ఓటర్లు ఉండగా, 566 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలంతా సీ విజిల్ యాప్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సారి ఎన్నికల్లో సాంకేతికను విరివిగా వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులకు 1905 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు. నమస్తే తెలంగాణ ఇంటర్వ్యూలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు విషయాలను ఆయన వెల్లడించారు.

*– యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ)*



# బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి

- ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
- సర్వేల్‌లో కాంగ్రెస్, బీజేపీ నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

8లో..



సంస్థాన్ నారాయణపురం : సర్వేల్‌లో కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యుడితోపాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి